

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

[illegible] 500 [illegible]

[illegible]

1921

[illegible] 0-2-0



భక్తవరేణ్యులారా,

శ్లో॥ "శ్రీశైలశిఖరం దృష్ట్వా! పునర్జన్మం న విద్యతే"

అను శ్లోకము ననుసరించి శ్రీశైలశిఖర దర్శన మాత్రముచేతనే జనులకు జన్మరాహిత్యము కలుగుచున్నది. ఇది భూకైవల్యమని చెప్పుటకు సందియము లేదు. ఏలననగా పరమశివుడు కైవల్యమునుండి యిందు గౌరి, గంగ, భ్రమరాంబ యను ముఖ్యములయిన శక్తిసమేతుడై వెలసినట్లును, అమ్మహాలింగము నొరులెవరును ప్రతిష్ఠించి యుండలేదనియు దెల్పు శ్రీశైలఖండాది గ్రంథములే ప్రబల ప్రమాణములు. మరియు నిందు కల్పవృక్షకామధేను చింతామణ్యాది సమస్త భాగ్యములును కలవనియు,

సమస్త దేవతలు నీక్షేత్రమందు శివుని సేవించుచున్నారను గ్రంథనిదర్శనములు పెక్కులుగా గలవు. భక్తకోటి తరచిచూచినను ఇందలి మహిమలకు మేర లేదు. ఇది శ్రీమద్గురు మూర్తులయినట్టియు, సమస్తనిగమాగమ వీరశైవాచార సంపన్నులయినట్టియు, తణుకు తాలూకా దైతంపూడ్యగ్రహార నిలయులయి యుండిన శ్రీచాగంటి వంశపావనులయిన వీరభద్రారాధ్యశేఖర వరప్రసాదలబ్ధమయి నీగ్రంథమును రచియింపగలిగితిని. ఇందలి భక్తిభావనల తెన్నుగ గ్రహించి యెల్లరుఁ గృతార్థులగుటకు గోరుచున్నదానను.

ఇట్లు విన్నవించు,
భక్తజనవిధేయురాలు,
చాగంటి వీరమ్మాంబ.

ఓం శివాయ నమః



తే॥ శ్రీరమానాథ ముఖ్యసంసేవితాంఘ్రి
మహితసురపూజితాంగ సన్మాన్యచరిత
యఘచయవినాశ శ్రీభ్రమరాంబికేశ
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ పూర్వసుకృతంబు నరులకు బాగ యదేని
నీదు దరిశనమబ్బునే నిక్కలింగ
ముందుగా నీకటాక్షంబె ముఖ్యముగద
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఆలకింపుము ప్రార్థన మానసమున
ననఘ మీదర్శనం బెన్నడబ్బునను చు
నభిలషింపంగ సాఫల్యమయ్యె నేడు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఎన్న శాశ్వతమెయ్యది యిహమునందు
కన్న మూసిన సర్వంబు సున్నయె కద
తరుణమొసంత నిలువదీ తనువుధాత్రి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

॥ యోగయాగాసన ప్రాంతమ్ముల జూడ
శక్తి జూడ భవానురక్తి జూడ
వైభవమాహాత్మ్యము జూడ సంతసమగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

సీ॥ ఎందుజూచిన మహనీయ సందిగములు
పరమపావనలింగముల్ పరిఢవిల్లు
పారమే లేదు నీదివ్యభక్తతతికి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ లోంటి సుకృతంబు లేమి ముక్కంటి నీదు
దివ్యపాదాబ్జభక్తిలో దిట్టపడవె
యుక్తి శ్రేయమునకు నిబుద్ధి బుట్టగలదె
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ శారదప్రతానుగాన మంత్రముత్రైన
యెన్ని యోగాల్ల త్రోసి యిఖిలంబు గాక
పరమవైరాగ్యసముంచి భయము లేదు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ బహుళప్రాతిపన్నమైన ఆరాధనల్లెల
మహామహుల ప్రాణసముల నేర్పు మాన్యములను

ప్రాప్తియుండినొ సత్యపవిత్రముల
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ బాలురైనను కడుపసిబాపలైన
ముసలులున్నైన నీశైలమును దరిజనగ
వెరవకింతయు నభిలాష సరుగుచుంద్రు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ శిఖరదర్శనమాత్రాన చెంతకైన
జన్మరాహిత్యమందురు సద్విబుధులు
నిన్నుదర్శించుఫలమింక నెన్నవశమె
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తునాలాపమునువిని పలుకవమన
కటకటాయని వానినిగాచుచుంటి
శిలమదినీడగాకయే వేలుపుకగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తవత్సలుడొకవరి భక్తినీవారు
నిన్ను స్మరియించినంతనె నిండుముదము
యిపునునీదర్శనానంద మొసగినొసగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ స్వాత్మమునిమనమ్ము రక్తను గొల్చి సత్ఫలంబు
గొనినవారెందునను గనగరాదు
వలపనీపాటిదైనంబు ధరనెవండు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస।

తే॥ ఎవ్వడేరీతి భావించి యీశ నిన్ను
నమ్మియుండునో యట్టిచందమ్ము వాని
గరుణ రక్షింతువయ్య సాక్షాత్కరించి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భూతిరుద్రాక్షమయము నీభూమియెల్ల
లింగమయమెల్ల భక్తాళిలీల లెందు
మహితసత్కీర్తిసాంద్ర సన్మాన్యచరిత
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తమందార నినుచేర భయములేదు
భీకరాకారజంతుల కాకరమగు
కాననంబైన నీకటాక్షమున కాశి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ దశరథసుతుండు తొల్లి నిదానవవిభు
వధమొనర్చి తదీయపాపపువిము క్తి

నిండుననుగాడ బొందనో యిందువహాళి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ నీదుభక్తుల శోధించు నీమమెంచి
యెన్ని యోహూహములు చేస్తి లెనయ నీవు
నిన్ను దెలియంగ వశమా నెనీలకంఠ
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ తమ్ముచూలికినైనను దుస్తరమటన్న
తరమెమమువంటివారికి దైవరాయ
యలరునీవ్యభూమి మహాత్మ్యమెన్న
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భళిరనీతీర్థవాసుల భాగ్యమేమి
పరమపావనఘట్టముల్ సరసువేది
మొదలుగాగలనిధులును ముదమునొదవు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఇష్టసంకల్పసిద్ధులై యొసగుహారు
పూర్ణనైశాగ్యభాగ్యంబు బారయువారు
నుస్థిరంబుగనిన్నుగొల్చు సుగుణధనులు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ మనసునిల్పించి భక్తులమనుచుశిల
మూనియుండుటజేసియే మౌనివంద్య
విపినమధ్యంబునందున వెలసియుండి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥
తే॥ పంచమఠములుకోనేళ్లు భాసురముగు
బిల్వవనపంక్తినందులు బెడగుమీరు
దేవళంబులు నీకడఁ దేజరిల్లు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥
తే॥ త్రిపురసంహారమొనరించి దేవతలకు
భీతిమాన్పిమనిచిన భాతిదెలుపు
కమలపండువుఁ త్రిపురాంతకంబుగంటి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥
తే॥ సురలకైనను వర్ణింపతరముగాదు
సూర్యచంద్రులమీరి సుషుమ్నగతిని
పరమశివుజూపుచుక్కల పర్వతంబు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥
తే॥ వర్ణనాతీతమైయొప్పు స్వామినీదు
క్షేత్రమహిమల నరయుచు క్షితితలమున

నింతటిమహాత్మ్యలేదని యెంతు్రిజనులు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ విమలజలపూరితంబులై వినుతిగాంచి
గా్రలుపాతాళగంగ లింగాలఘట్ట
ములనుగనుగొంటిస్నానంబు సలుపుకొంటి
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ అరసిఘంటార్కసిద్ధేశు నాలయంబు
మ్రొక్కితల్లింగమునకు గేల్మోగిచివాస
బింబమూర్తంబుఁజూచి తానందమలర
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ముజ్జగంబులదొరవని మోహమలర
జాటునీవైభవోన్నతుల్ సంతతంబు
మంగళప్రదదివ్య సన్మానివంద్య
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ నీసమక్షంబుజనులకు నిత్యపఠాట
సన్నిధినిబిడి మటుమాయసదనములకు
తరలిపోవంగనిసు మంతతలపురాదు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ కోలనులకవెల్ల దివ్యమౌ కోలనుగంటి
శ్రీసరస్వతిపేరిట వెలుగుచుండు
దీనిదరిగుహాలంబినాడు దివ్యమునులు
శ్రీగిరి ....చిద్విలాస॥

తే॥ ఘోరమౌకాళ్ళమలదాట నద్భుతమగు
గుహాలవిలసిల్లు భీముని కోలను వెలయు
నందుమహిమలువినగ నానందమొదవు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ అనఘుడైనట్టి భీమసేనాఖ్యుడిందు
తనమనోరూఢిభావించి దనుజహరణ
నీకటాక్షంబుబడసిన నియతిదెలుపు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ పుష్పితారామములతోడ ముద్దుగుల్కు
కొమరుమీరునుకోనెల్ల గొదవలేక
మహిమవిలసిల్లు నోంకారపర్వతంబు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ స్వామిభక్తులుమార్గ విశ్రాంతిదీర్ప
దేహమాలిన్యములువీడి తేజరిల్ల

ననుగుణాంబుగ మహానంది యలరుచుండు
శ్రీగిరి..............చిద్విలాస||

తే|| ఇందుచిత్రింబులెల్ల నక్షేంద్రమాలి
నీప్రభావంబు లేదెల్పు నిగమవేద్య
సరిదులునుకుండములు మెండు నాగభూష
శ్రీగిరి..............చిదిలాస||

తే|| నలుదెసలనందిముఖములు నలిలధార
లలవి లేకుండఁ గుండంబులందువాయు
నందుమంటపములపూజ లలరుచుండు
శ్రీగిరి..............చిద్విలాస||

తే|| అమ్మ నీశులు నీప్రాపున రసియిందు
జపతపంబులు సేయుచు జననమరణ
దుఃఖవారాసితరియింతురి దురితనాశ
శ్రీగిరి..............చిద్విలాస||

తే|| వింటిమాఱేఁ జెన్నుమహిమలు వెలసినట్లు
వానిశులభక్త సేవింప వశముగాక
నచ్చెరువుపొందినమలిత్రి సనఘచరిత
శ్రీగిరి..............చిద్విలాస||

తే॥ ఎన్నియుగములనుండి భాసిల్లుచు నిదియు
నీమహత్త్వపరిభావంబు నిర్ణయింప
నలవిగాకుండె గ్రంథంబు లందునెందు
శ్రీగిరి.............చిద్విలాస॥

తే॥ దీనబాంధవనీకృప తేటపడియె
సురలుమొఱలిడ గరళంబు జోద్యమమర
నీదుకంఠంబునందున నిలిపినపుడు
శ్రీగిరి.............చిద్విలాస॥

తే॥ మాయసంసృతిక్లేశముల్ పాయుచున్న
నీదు సాన్నిధ్యమందున నిలిచియున్న
నెంతపాపాత్ముడైన నీశ్వరేశ
శ్రీగిరి.............చిద్విలాస॥

తే॥ తావకస్తోత్రములకు నెన్నదానలంబు
భక్తజనసేవితంబు శోభాన్వితంబు
నీమఠంబు నిరతంబు నిర్మలంబు
శ్రీగిరి.............చిద్విలాస॥

తే॥ ఎన్నితీర్థంబులరసిన నేమిగన్న
నేమివిన్నను శ్రీగిరి నేగకున్న

జన్మసాఫల్యమదియున్న జగతినెన్న
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ సంకేతమునన్న భక్తి సంస్కరణసేయ
పూనికవలెన్న సేవేళఁబూజసేయ
గంతశసుకీతు మదినెవ్వఁడలరనిష్ఠ
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ ఎచ్చటనోయున్న జనివాడ నెన్ననేల
నరయ బ్రత్యక్షకైవల్య మనఁగఁదగిన
నీదు శైలంబుఁజూచితి నిఖిలవేద్య
శ్రీగిరి..............చిద్విలాస॥

మంగళిక.

తే॥ శ్రీగురుస్తోత్రము సకలంక చిత్తసనక
ధ్యానమొనరించి భక్తసత్తములవలన
వీరశైవసదాచార విధులనెఱిఁగి
గురుచరేశ్వర పూజల నెరపుచుంటి
నీశనీదివ్యచారిత్రి మెలమిదెల్పు
గ్రంథశోధనకాలంబు గడపుచుంటి

జ్ఞానసంపన్నులే బంధుగణముగాఁగ
యతులు నీపద భక్తి యోగనముగాఁగ
నిన్ను గొల్చెదము మని యతిగ
నమ్మియుంటిని పరమేశ నెమ్మితోడ
సన్నుతగుణాలవాల నీకన్న వేరు
దైవములు లేరు రక్షించుదాతవీవ
యిచ్చట భ్రమరాంబతో వసియించుచుంటివి
గుట్టలును మెట్టలును దాటి వట్టడవిని
గన్న త్రిపురాంతకంబు జంగాలపల్లి
మున్నగాగల స్థలములు నన్ని జూచి
హాటకేశ్వర శిఖరేశ్వరాది దివ్య
ధామములనుగాంచి యానందమూర్తివైన
నిన్ను గనులారదర్శింప నేటికిటకు
వచ్చితిని వేడ్క శివరాత్రి నుచ్చ్యాటరయు
సాక్షి గణపతిగనుగొని సన్నుతించి
స్వామి నీమునసేవలు జంగమునన
భక్తి భావనలనుగంటి పావనముగ
[illegible]

తతులు నైవేద్యములు మహోత్సవములర్ప
మంగళధ్వనులెసఁగ మృదంగఘోష
ములరఘంటలుమ్రోయంగ నలుదెసలను
ప్రమథులును నందికేశులు ద్వారపాలు
లైనభృంగియుఁ జండియునధికభక్తి
గొలువఁ గొలువున్నలోకేశ దొలఁగెఁ ఘనము
భవభయమువాసె కైవల్యపదవి చెలఁగె
నేఁడుధన్యాత్ముఁడనైతిని నిగమవేద్య
శరణుశరణంటిఁబ్రోవుము కరుణఁజూడు
వినుముచాగంటి వంశజ వీరభద్ర
గురుకటాక్షంబు సంధిల్లఁగూర్చినట్టి
విమలమతితోడ చాగంటి[illegible]
శ్రీగిరి..............చిద్విలాస॥

కీర్తన.

ప. శ్రీశైలనాథుసత్కటాక్షసిద్ధి పడయువారికిన్
వాసిగఁజేకూరును కైవల్యపదవిఘనంబుగన్॥
1. వరవరదయానిధియత్నించు వరదుఁడుసురవ్రా
[illegible]। వర[illegible] కలుగు। స[illegible]

తరంబుచోద్యముగ ||శ్రీ||

2. నారదాదిమునులును సురలు । నారతంబుగొల్వ గను । భూరి ప్రభవోన్నతి గొలువుండుసార్వ ము నిత్యముగ ||శ్రీ||

3 సారమునిన గానిమూరు । ననధి దేల్చిభక్త లన్ । ధీరతపాలించు మరియు దీనజననిధానముక్తి

4 ఇంతకంటెవేరు దైవ మెందులేదు చూడగ గన । సంతతమును గొలువవలయు జనులు నిర్మలాత్ములై ||శ్రీ||

5 శ్రీరమాంబభక్తురాలు విపులముగను దెల్పెడిన్ సారమైనవాక్యములివి స్వాంతముల ను నిల్పుడీ ||శ్రీ||

మంగళహారతి.

ప. మంగళమిదెగైకొనుమా । మహానీయశ్రీ మల్లికార్జున మహాలింగ ||మం||

1. మంగళము శ్రీమాంతరంగ । మానివరహృదయాబ్జభృంగ । గంగశ్రీ భ్రమరాంబ గాఢకలిత శృంగారాంగలింగ ||మం||

చ. నందీశానాదిగణయుత। వందితశ్రీ। యిందుశేఖర
గౌరీప్రియ ॥మం॥

2 వందనంబిదె గొనుము నిరతము డెందమలరగ ని
న్ననమ్మితి। నందియుంటులు పిడిసినద।
మందసిల్పితి సత్యమంతయు ॥మం॥

చ. కందర్పహారభాసురా। శ్రీపార్వతీసుందరగిరి
శేశ్వరా ॥మం॥

3. ఎందుజూచిన నీవెదిక్కయి। యుందువనుచును
వేదమ్ములయు। బొందుగా చాటింపుచుందును ఓయి
దీనావనపావనా ॥మం॥

చ. నిత్యమంగళదాయకా। మృత్యుంజయ। భృత్యు
ని మముగావుమ ॥మం॥

సత్యశాశ్వత కీర్తిశోభిత। సాధుజనసుమనోహ
రా। నిత్యమును చాగంటివీరమ భృత్యురాలిని
గావుమా ॥మం॥

ఔషధములపట్టి.

[illegible] రసము:— గూఢమైన్యరసారి పంచ్య దా [illegible] హా 3½ 96 గామన్న వి. మాత్రలు 100 32-8-0

[illegible]సాంతకము:— 12 సం॥ల ముఖరోగముల సమస్త [illegible] ఆశ్చర్యకరముగా శమింపజేసి [illegible] [illegible] కరిపించేసిన [illegible]. [illegible] చేయు నవసరముండదు. మూర్ఛవచ్చిన వారి కి ఉపయోగించును. రు 0—8—0

[illegible]:—6 ఔన్సులు రు 1-0-0 [illegible] తయారు చేయబడిన రసాయనము. పైత్యరోగము లకు దివ్యౌషధము.

[illegible]:—6 ఔన్సులు రు 1-10-0 [illegible] [illegible] చేయబడినది. మొదటను బాగుచేసి [illegible] చేయును. ధాతుశక్తి నిచ్చె [illegible] [illegible] [illegible] ఉపయోగకరము.

[illegible]

[illegible] సన్ & కో, ఏలూరు అనివార్య[illegible]